జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 1 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 5



# జగిత్యాల వాసికి డాక్టరేట్




**జగిత్యాల బ్యూరో, నవం బర్ 30, ప్రజాజ్యోతి:**

జగిత్యాల పట్టణానికి చెందిన బొద్దున జమున పీ.హెచ్.డీ పట్టాను అందుకొన్నారు. గణితంలో పి.హెచ్.డి తీసిస్ లో భాగంగా బయో కన్వెర్షన్ ఇన్ పోరస్ స్క్వేర్ క్యావిటీ కంటైన్ గ్రయో టాపిక్ మైక్రో ఆర్గనైజిమ్ ఆండ్ నానో ఫ్లూయడ్ అనే అంశంలో పరిశోధనలను పూర్తి చేశారు. కే. ఎల్ యూనివర్సిటీ పూర్తి చేసిన తీసిస్ తో శనివారం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవిధ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అసోసియేట్ వైస్ ఛాన్సలర్ జి. పార్థసారథి చేతుల మీదుగా విజయవాడ లో డాక్టరెట్ పట్టాను అందుకొన్నారు. జమున డాక్టరెట్ పట్టాను అందుకొన్న సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.







**జగిత్యాల పట్టణంలోని 1500 ఆటోలకి QR కోడ్ తో అనుసంధానం**

**ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, పరిమితి లోపు ప్రయాణికులను ఎక్కించుకోవాలి**

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

## ప్రయాణికులకు ఆటోలో
# సురక్షితంగా ప్రయాణం

**జగిత్యాల బ్యూరో, నవం బర్ 30, ప్రజాజ్యోతి:**

ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్వీసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు, సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడీకరించిన సమాచారంను MY AUTO IS SAFE అప్ క్యూ ఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ జిల్లా పోలీస్ గ్రౌండ్ లో ఈరోజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని రాబోవు కాలంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు "MY AUTO IS SAFE" అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన, దురుసుగా మాట్లాడిన, మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల QR కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే

మిగతా 2 లో...

## ముత్తారం కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**పేద బిడ్డలు చదువుకునే పాఠశాలలను బలోపేతం చేయాలి..**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



**ముత్తారం నవంబర్, 30 (ప్రజా జ్యోతి)**

బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం మండలంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా పాఠశాలలో కొన్ని సమస్యలు పరిష్కారం అయినా మరికొన్ని సమస్యలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక విద్యార్థి అస్వస్థతకు గురై ఉందని, ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నామన్నారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం పరిపాలనను మరిచి ప్రతిపక్షాలపై దాడులకు ప్రాముఖ్యత ఇస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు, మోడల్ స్కూల్ లలో విద్యార్థులను చేర్పిందుకు రికమండేషన్ లు ఉండేవని, కానీ ఈనాడు రేవంత్ సర్కార్ లో గురుకులాలు, మోడల్ స్కూల్ లపై నమ్మకం సన్నగిల్లుతోందని, గురుకుల పాఠశాలల నుంచి విద్యార్థులకు వెళ్లిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం

మిగతా 2 లో...

## పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

**పట్టణ చివరి వార్డుల మౌలిక వసతులు ఏర్పాటు**

**మున్సిపల్ చైర్మన్ అడ్వల జ్యోతి లక్ష్మణ్**



**జగిత్యాల బ్యూరో, నవం బర్ 30, ప్రజాజ్యోతి:**

పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అద్యక్షురాలు అడువాల జ్యోతి లక్ష్మణ్ అధ్యక్షతన నవంబర్

మిగతా 2 లో...



## నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

**విధుల్లో చేరిన 349 మంది నూతన కానిస్టేబుళ్లు**

**పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**కరీంనగర్ క్రైం, నవంబర్ 30, ప్రజాజ్యోతి,**

తొమ్మిది నెలలు ట్రైనింగ్ పూర్తి చేసుకొని డ్యూటీలో చేరుతున్న కానిస్టేబుళ్లు నీతి, నిజాయితీతో విధులు నిర్వర్తించాలని పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. కరీంనగర్ కమిషనరేట్ కి నూతనంగా భర్తీ అయిన 349 మంది సివిల్ కానిస్టేబుళ్లు, పురుషులు 150 మంది, మహిళలు 86 ఎం,ఏ ఆర్ కానిస్టేబుళ్లు పురుషులు 95, మహిళలు 18 మంది శనివారం విధుల్లో చేరారు, ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విధుల్లో చేరే నూతన కానిస్టేబుళ్లకు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి శనివారం బ్రీఫింగ్ నిర్వహించారు, ట్రైనింగ్ ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లను కేటాయించడం జరిగిందన్నారు, ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలన్నారు. తెలియని విషయాలని సీనియర్ల ద్వారా

మిగతా 2 లో...

## నీతి,నిజాయితీతో విధులు నిర్వర్తించాలి



(మొదటి పేజీ తరువాయి...)

నేర్చుకోవాలన్నారు.ఇప్పుడు నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల తమ సర్వీస్ లో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ ఎంత కష్టపడ్డారో ధరించాక అంతే భాద్యతగా వ్యవహరించాల న్నారు.క్రమశిక్షణ తప్పనిసరి అని అన్నారు.నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. ట్రైనింగ్ లో వారు కనబరిచిన ప్రతిభ ఆధారంగా నూతన కానిస్టేబుళ్లను పలు పోలీసు స్టేషన్లకు కేటాయించామని పోలీస్ కమీషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ ,ఏ వో మునిరామయ్య , ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐ లు రజినీ కాంత్ , జానీమియా , కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి లు మినిస్టీరియల్ సూపెరింటెండెంట్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తారం కస్తూర్బా పాఠశాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



(మొదటి పేజీ తరువాయి...)

గురుకుల పాఠశాలలు,మోడల్ స్కూల్ ల్లో అన్ని వసతులు కల్పించి బలోపేతం చేసే దిశగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన పేదింటి విద్యార్ధులు చదువుకునే గురుకులాలు, మోడల్ స్కూల్ ల బలోపేతం చేయాలని, మంచి వాతావరణం, నాణ్యమైన బోజనం అందించేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పారుపెల్లి టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి రవి కుమారుడు అభిలాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన సంఘటనను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుధా టి రవీందర్ రావు, మాజీ పిఎస్స సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నూనె కుమార్, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, నాంసాని సమ్మయ్య, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## తహసిల్దార్ సుమన్ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే

### పారుపల్లిలో అవగాహన కార్యక్రమం



**ముత్తారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

మండలం పారుపల్లి గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని ముత్తారం తహసిల్దార్ సుమన్ ఆధ్వర్యంలో శనివారము నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు తప్పవని, మూఢనమ్మకాలపై, ఆలయాల్లోకి నిషేధించడం,దళితులను చిన్నచూపు చూసి దూషించిన చట్టపరంగా కేసులుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంఈఓ ఓదెలు, సోషల్ వెల్ఫేర్ జూనియర్ అసిస్టెంట్ సాయికుమార్, గిర్దావర్ రాజబాబు,భవానీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ప్రయాణికులకు ఆటోలో సురక్షితంగా ప్రయాణం





(మొదటి పేజీ తరువాయి...)

అట్టి ఆటో డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుంది వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్,ఎమర్జెన్సీ కంప్లైంట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు. ఎమర్జెన్సీ కాల్ లేదా టెక్స్ట్ రూపంలో స్పందించినప్పుడు ప్రయాణికులు ప్రయాణిస్తున్న ప్యాసింజర్ వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కి వెళ్తుంది వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్ కి చేరుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు "MY AUTO IS SAFE" స్టిక్కరింగ్ పోస్టర్ ను రిలీజ్ చేస్తూ, ఆటో డ్రైవర్లకు అందించడం జరిగింది. ఎస్పీగారు స్వయంగా ఆటో లో కూర్చొని QR కోడ్ ను స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు. ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్,హిట్ అండ్ రన్ చేసిన ఈ అప్ ద్వారా కంప్లైంట్ చేయవచ్చు అన్నారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ఆటో లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు అని పరిమితి మించి ఎక్కించుకుంటే చర్యలు తీసుకుంటాం అన్నారు.మద్యం తాగి వాహనాలు నడపడం నేరం అని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడితే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చెస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, RTO శ్రీనివాస్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, రూరల్ సీఐ కృష్ణరెడ్డి, QRCODE అప్ రుపకర్త రమేష్ రెడ్డి , RI వేణు, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, ఓనర్స్ పాల్గొన్నారు..

## పట్టణ అభివృద్దే ప్రథమ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

2024 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. జగిత్యాల పట్టణములో Under Ground Drainage, కమ్యూనిటీ హాల్స్, వివిధ అభివృద్ధి పనులు మరియు నూకపల్లి 2BHK అర్బన్ కాలనీలో స్కూలు, హాస్పిటల్, వార్డ్ ఆఫీస్, పోలీస్ ఔట్ పోస్ట్, టెంపుల్, మజీదు, చర్చి, స్మశాన వాటిక ఇతరాత్రా మౌళిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టుటకు శాసన సభ్యులు యం సంజయ్ కుమార్ రూ.100.00 కోట్లు మంజూరి చేయుటకు గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరగా వారు Special Development Fund క్రింద రూ.100.00 కోట్లు మంజూరి చేయుటకు సానుకూలముగా స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయము నుండి D.P.R. త్వరితగతిన తయారుచేసి పంపుటకు ఆదేశములు జారిచేసినందున ఇందులకు శాసన సభ్యులు ముఖ్యమంత్రి కి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానము ద్వారా దన్యవాదములు తెలుపడము జరిగినది. కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన "NAKSHA" (National Geo Special Knowledge Land Survey of urban habitations) అనే పథకము క్రింద తెలంగాణ రాష్ట్రము లోని (10) పట్టణములకు మంజూరి చేయగా అందులో జగిత్యాల పట్టణము ఎంపిక అయ్యేవిదముగా కృషిచేసిన శాసన సభ్యులు ముఖ్యమంత్రి కి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు దన్యవాదములు తెలుపడము జరిగినది. నూకపల్లి 2BHK అర్బన్ కాలనీ యందు మౌళిక సదుపాయాలు కల్పించుట ఇతర అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను నూకపల్లి 2BHK అర్బన్ కాలనీని మున్సిపల్ యందు వీలినం చేయుటకు, నూతన మాస్టర్ ప్లాన్ ను URDPFI మార్గదర్శకాల ప్రకారము మరియు రైతుల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా నూతన మాస్టర్ ప్లాన్ తయారు చేయుటకు కౌన్సిల్ ఆమోదముతో ప్రభుత్వమునకు పంపుటకు గాను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవముగా ఆమోదము తెలుపడము జరిగినది. పట్టణములో నూతనముగా అభివృద్ధి చెందుతున్నటువంటి ప్రాంతములలో వీధి విద్యుత్ దీపములు ఏర్పాటు చేయుటకు గాను రూ.45.00 లక్షలు, పట్టణములో వివిధ వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను 15th Finance Commission grants రూ.150.00 లక్షలు అలాగే మునిసిపల్ సాధారణ నిధులు రూ.115.00 లక్షల కేటాయింపు, మునిసిపల్ పారిశుధ్య శాశ్వత మరియు కాంట్రాక్ట్ కార్మికులకు దుస్తులు, కొబ్బరి నూనే సబ్బులు అందజేయుటకు గాంధీ విగ్రహ మరియు అంబేద్కర్ విగ్రహ మరమత్తులకు నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించడం జరిగినది. ఇట్టి సమావేశములో ప్రవేశపెట్టిన (32) అజెండా అంశములను గౌరవ కౌన్సిల్ సభ్యులు ఆమోదించడము జరిగింది. ఇట్టి సమావేశములో గౌరవ కౌన్సిల్ సభ్యులు, గౌరవ కో–ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ కమీషనర్, మునిసిపల్ ఇంజనీర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్

**ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లు.**

**యువ వికాసం పేరుతో దగా చేసిన చరిత్ర కాంగ్రెస్ దే ఇంటర్నేషనల్ స్కూల్స్ కు కనీసం శంఖుస్థాపన లేదు..**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**



**ముత్తారం, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో యువ వికాసం పేరుతో విద్యార్థులను దగా చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ విమరించారు. కాంగ్రెస్ ప్రజా వంచన దినాల్లో బాగంగా శనివారం ముత్తారం మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ వికాసం పేరుతో ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హమీ ఎటు పోయిందని ఆయన ప్రశ్నించారు. ఐదు లక్షల కాదు ఐదు రూపాయలు ఇవ్వకుండా కాంగ్రెస్ పాలకులు సంబరాలు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారని విజయోత్సవాలు చేసుకుంటాండ్లో సమాధానం చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీల్లో మహిళలను, రైతులను, నిరుపేదలను మోసం చేసినట్లే విద్యార్ధులను, యువతను దగా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. యువ వికాసంలో రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇంటర్నేషనల్ స్కూల్ కు శంఖుస్థాపన చేశారా అని ప్రశ్నించారు. మానీఫెస్టో కమిటి చైర్మన్ గొప్పలు చెప్పుకునే మంథని ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు. పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందుకేనా విజయోత్సవ సంబరాలు నిర్వహించుకుంటున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రౌడీలుగా చిత్రీకరించడం అలవాటుగా మారిందని, అలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై కాంగ్రెస్ ప్రజావంచన దినాలు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయని ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ పిఎస్సి చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి, మాజీ సర్పంచ్ నూనె కుమార్, ఎర్రబెల్లి పాపారావు నాంసాని సమ్మయ్య చల్ల సమ్మయ్య, నరేడ్ల రమేష్, దాసరి దామోదర్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు





**సుల్తానాబాద్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)**

బాల శక్తి మెగా ఆధ్వర్యంలో శ్రీ.చైతన్య విద్యాసంస్థల సౌజన్యంతో సుల్తానా బాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతుల విద్యార్థులకు వాలీ బాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు జాతీయ, రాష్ట్ర స్థాయి లో క్రీడాల్లో రాణించిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.విద్యార్థులు, క్రీడా కారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణిం చాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణి క్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయిం చడం జరిగిందన్నారు.అలాగే ఒలం పిక్స్‌లో,అంతర్జాతీయస్థాయిలోతెలం గాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేం దుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానా బాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని,గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడాలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరు గుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తా నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మిను పల ప్రకాష్ రావు శ్రీ చైతన్య విద్యాసం స్థల యాజమాన్యం ఉపాధ్యాయులు క్రీడాకారులు,విద్యార్థులు ప్రజాప్రతిని ధులు, కాంగ్రెస్ నాయకులు గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం టైరు కింద పడి పాప మృతి



**సుల్తానాబాద్, నవంబర్ 30( ప్రజాజ్యోతి ):**

ఓ వాహనం ట్రాలీ చిన్నారి నవ్వులను చిదిమేసింది. వాహనం టైరు కింద పడి చిన్నారి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సుల్తానాబాద్ మండలం కదంబపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామంలో రోడ్డుపై ఆడుతున్న పాప క్షణాల్లో అనంత లోకాలకు వెళ్లిపోయింది. రోజు మాది రిగానే ఉదయం లేచిన చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రక్కనే ఉన్న ట్రాలీని రివర్స్ తీస్తుండగా ప్రమాదవశాత్తు దాని టైర్ల కింద పడి రఫీనా అనే ఏడాది పాప అక్కడికక్కడే మృతి చెందింది. ఉదయం లేచి ఆడుకుంటున్న పాప ఒక్కసా రిగా మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పొట్టకూటి కోసం పాప తండ్రి రాజ్ మహ్మద్ దుబాయిలో జీవనం కొనసాగిస్తుం డగా, రోజులాగే తల్లి ఖరీదా ఇంట్లో పనిచేసుకుంటుంది. రఫీనా ఇంటిముందు ఆడుతుండగా, ఇంటి దగ్గరలో ఉండే షకీల్ అనే వ్యక్తి తన వాహ నం ట్రాలీ వెను కకు తీసే క్రమంలో ఆడుకుంటున్న పాపను చూడకుండా వాహనం పైనుంచి నడ పడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ప్రజాపాలన కళాయాత్రలో సాంస్కృతికసారథి బృందం



**చొప్పదండి, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి అవుతున్న సంద ర్భంగా సాంస్కృతిక సారధి కళాకారులు ఆట,పాట నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు,6గ్యారంటీల అమలు పై ప్రదర్శనలు ఇచ్చారు. జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ లక్ష్మణ్ కుమార్ పర్యవేక్షణలో సాంస్కృతిక సారధి కళా బృందం కార్యక్రమాలు నిర్వహిస్తోంది. చొప్పదండి మండలం కోనేరుపల్లి,కాట్న పల్లి,సాంబయ్యపల్లి గ్రామాలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలనూ వివరిస్తూ ఆట,పా టలతో అలరించారు. కళాకారులు దుర్గమురళి,వొళ్ళల వాణి,కైదీ తిరుపతి,గొ ల్లపల్లి శ్రీకాంత్ చారి,పుల్ల శ్రావణ్,గసికంటి సంధ్య,పంతంగి అర్చన,చిలుమల రాధా,కంసాని ఉదయ,సోనీ పటేల్,నవాజ్ తదితర గ్రామాల ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ట్రాప్ లో పడకుండా

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ

**చొప్పదండి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):**



కెసిఆర్ ట్రాప్ లో పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ అన్నారు. శనివారం "ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల కోసం జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ 10 సంవత్సరాల కుటుంబ పాలనలో ప్రజలు విసుగుచెంది కాంగ్రెస్ వైపు చూశా రని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు, మేనిఫెస్టోలో ఇచ్చిన ఇతర హామీలు అన్ని అమలు చేయాలన్నారు. కెసిఆర్ ,కేటీఆర్ పై విమర్శలు మాని ఇచ్చిన హామీలు అమలు చేయడంలో శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళలకు బస్సు సౌకర్యం తప్ప మిగతా గ్యారంటీ లేవి పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. రుణ మాఫీ 40 శాతం మాత్రమే అయిందనీ, రైతు భరోసా మరిచారని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా అదనంగా తులం బంగారం హామీ ఏమైం దని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవ త్సరం పూర్తయిందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఎంతమందికి ఇచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో వరంగల్, తుక్కుగూడ సభల్లో సన్నధాన్యానికి మాత్రమే కాదు ప్రతి పంటకు బోనసి స్తామని హామీ ఇచ్చారన్నారు. నిరుద్యోగుల నోటిఫికే షన్లు ఏమయ్యాయని, లాప్‌టాప్‌లు ,స్కూటీల సంగతి ఏంటిఅని ప్రశ్నించారు. పెన్షన్లు రు. 2000 నుంచి రూ.4వేలకు పెంచుతామని మాట తప్పారని, మహిళ లకు నెలకు రు. 2500 జాడే లేకుండా పోయింద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. కొట్లాడి తెచ్చు కున్న తెలంగాణలో సక్రమ పాలన అందించాలని కేసీ ఆర్ ట్రాప్‌లో పడవద్దని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పరస్పర విమర్శలతో నాలుగు కోట్ల ప్రజ లను మభ్యపెట్టడం మానుకోవాలని హితవు పలికారు. నాయకులకు ప్రజలే దేవుళ్ళని ఆ విషయం విస్మరించ రాదని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు చనిపోతే ప్రభుత్వ స్పందన సరిగ్గా లేదన్నారు. ఏబిసిడి వర్గీకరణ అంశంపై అమ లుకు హామీ ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ , బిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయం గా రాష్ట్రంలో బిజెపి ఎదిగిందని అన్నారు.

## ఓపెన్ 10th, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్స్ కి చివరి తేదీ 11 డిసెంబర్

### భక్తు విజయ్ కుమార్



**చొప్పదండి, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ):**

ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ చేయడానికి చొప్పదండి మండల కేంద్రంలోని ఎక్స లెంట్ హైస్కూల్ లో అడ్మిషన్స్ జరుగుతున్నాయని కోఆర్డినేటర్ భక్తు విజయ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ చదవ లేకపోయామని బాధపడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ ప్రవేశాల కోసం 11-12-2024 వరకు జరుగుతున్నాయని తెలిపారు.ఈ సర్టిఫికెట్ పై చదువులకు, ప్రమోషన్స్‌కి అర్హులు. చదువుకునే వారికి సువర్ణ అవకాశం కల్పించబడిందని తెలిపారు.SSC కి ఫోటో, ఆధార్ కార్డు, TC ఒరిజినల్, క్యాస్ట్, సెల్ నంబర్, ఇంటర్ కి ఫోటో, ఆధార్, SSC మెమో, క్యాస్ట్, సెల్ నెంబర్ కావాలని తెలి పారు.పూర్తి సమాచారం కోసం ఎక్సలెంట్ హై స్కూల్ 9848947288 ,9652608597 నంబర్ లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



**సుల్తానాబాద్, నవంబర్ 30 ( ప్రజాజ్యోతి ):**

అక్టోబర్ 30న కరీంనగర్ జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 సంవ త్సరాల బాలుర సెపక్ తక్రా పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఇండి యన్ పబ్లిక్ పాఠశాల ఎం. కళ్యాణ్ గుణాకర్ ఆరవ తరగతి విద్యార్థి డిసెంబర్ 1, 2 వ తేదీలలో కామారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సత్యం తెలియజేశారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థిని అభినందిం చారు.ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా,శారీరక ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని,క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం తథ్యం

**చొప్పదండి, నవంబర్ 30 ( ప్రజా జ్యోతి ):**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగిస్తుందని చొప్ప దండి మాజీ ఉపసర్పంచ్ ,మండల కాంగ్రెస్ నాయకుడు గుర్రం రాజేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతున్నదని ప్రశంసించారు. చొప్ప దండి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో మమేకమై పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ అయిందని, రైతు భరోసా కూడా త్వరలో అందుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలు అమలు అవుతున్నందున ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## రైతు వేదికలో రైతు పండుగ



**చొప్పదండి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలకేంద్రంలోని రైతు వేదికలో శనివారం రైతు పండుగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.వంశీ కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ సమావేశం



**చొప్పదండి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** మండల విద్యాధికారి కార్యాలయంలో శనివారం ప్రభుత్వ పాఠశాలల రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్లతో సమావేశం నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాస్ దీక్షితుల మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం చేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పలు సలహాలు సూచనలు చేశారు. విద్యార్థులకు వడ్డించేకంటే ముందు విద్యార్థుల కమిటీ, ఉపాధ్యాయులు టెస్ట్ చేయాలని తెలిపారు. విద్యార్థుల నమోదు కార్యక్రమం అలాగే వారి వివరాలు పూర్తిగా ఎంటర్ చేయాలని , ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే వెంటనే చేసుకోవాలని తెలియజేశారు. అపార్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల వివరాలు అన్ని సక్రమంగా ఉంటే అపార్ ఐ డి క్రియేట్ చేయాలని పేర్కొన్నారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వే డిసెంబర్ 4వ తేదీన మండలంలోని రెండు పాఠశాలల్లో (నవోదయ, ఆదర్శ పాఠశాల) ఆరు, తొమ్మిది తరగతులకు నిర్వహిస్తారని తెలిపారు. దానికి సన్నద్ధత కావాలని సూచించారు. విద్యార్థుల మార్కులను వారికి పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్సైకి సన్మానం



**కరీంనగర్ క్రైం, నవంబర్ 30, ప్రజాజ్యోతి,** కరీంనగర్ కమీషనరేట్ సీసీఎస్ లో పనిచేస్తున్న ఏఎస్సై కె రఘుపతి రెడ్డి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించి శనివారం పదవి విరమణ పొందిన సందర్భంగా కరీంనగర్ అడిషనల్ డీసీపీ ఏ.లక్ష్మీనారాయణ, కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖకు విశేష సేవలు అందించడం అభినందనీయమని అన్నారు, పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి వారి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం) ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికైన

# ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ విద్యార్థులు



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 30, (ప్రజాజ్యోతి)** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సమాజ హితమైన కార్యక్రమాలలో పాల్గొనేందుకు చేయూత నివ్వాలని తద్వారా వారికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు దేశం పట్ల నిర్వర్తించే బాధ్యతలను, వారికున్నటువంటి హక్కులను స్పష్టంగా తెలియపరిచినట్లయితే వారు సమాజంలో ప్రగతి ప్రధానంగా పయనించడమే కాకుండా ఇతరులకు సహాయం చేసిన వారవుతారని చెప్పారు. ఎన్.సి.సి. లోని కార్యక్రమాలు చాలా అద్భుతమైనవని, స్ఫూర్తిదాయకమని వారు కొని ఆడారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సాంఘిక ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ విషయాలను సమగ్రంగా తెలియపరుస్తూ సమాజ బాధ్యత వైపు ప్రేరేపిస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న ఎన్.సి.సి కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడే కార్యక్రమాలకు ఎంపిక చేస్తూ దేశానికి భవిష్యత్తును అందిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో పాఠశాలకు చెందినటువంటి పీ. ప్రసన్నకుమార్ 9వ తరగతి మరియు బి.సహస్ 9వ తరగతి త్వరలో అసెంబ్లీలో నిర్వహించబోయే జాతీయస్థాయి ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయం అని వారు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు పుష్పగుచ్ఛాలను అందజేసి ముందస్తు అభినందనలను తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వారి ఇరువురికి శుభాభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..

### మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన...




**చిగురుమామిడి, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని తిమ్మాపూర్ ఎక్సైజ్ ఎస్ఐ భారతి, ఎస్సై శ్రీకాంత్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి విస్డం స్కూల్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం విద్యార్థులతో క్లబ్ ఏర్పాటు చేసి, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన కల్పించామని ఎస్సైలు తెలిపారు. ఈ క్లబ్ లో ముగ్గురు ఉపాధ్యాయులు, ఇద్దరు విద్యార్థులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మత్తు పదార్థాల వాడము వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి వారికి దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అలాగే సమాజంలో చిన్న పిల్లల పైన జరిగే అఘాయిత్యాలు, వారి యొక్క రక్షణ భద్రత గురించి, మొబైల్ వాడకం గురించి అణను చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ సంప్ పై అవగాహన కల్పించారు. ఏదైనా పిల్లలకు సమస్యలు వచ్చినప్పుడు చైల్డ్ హెల్ప్ లైన్ కు కాల్ చేసి సమస్య పరిష్కారం అయ్యో విధంగా చూసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు నీలి శ్రీనివాస్, కరస్పాండెంట్ కంది సంధ్య, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు, ఏక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవంలో సహపంక్తి భోజనం చేసిన అధికారులు



**చొప్పదండి, నవంబర్ 30 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం అంబేద్కర్ కమిటీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల తాహసిల్దార్ పి. నవీన్ కుమార్ హాజరయ్యారు. తాహసిల్దార్ నవీన్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని అన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 14, 15, 17 ప్రతి ఒక్కరికి సమాన హక్కు ఎలాంటి వివక్ష లేకుండా ఉండే హక్కు ఇచ్చిందన్నారు. మానవులందరూ సమానమేయని భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి అలవాట్లు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు కూడా భారత రాజ్యాంగ నేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాగా చదువుకోవాలని కోరారు. భూ సమస్యలు ఉంటే తక్షణమే దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, తాజా మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, ఆర్ ఐ మోహన్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి అభినవ్, సోషల్ వెల్ఫేర్ అధికారి , కరోబార్ గోలి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కోలపురి అంజయ్య, లింగాల శంకర్, వార్డ్ మెంబర్ కోలపురి హనుమంతు , కార్తీక్ ,కోలపురి చంద్రయ్య ,పెద్దల్లి ప్రశాంత్, గజ్జల నర్సింగం, చందు, మల్లయ్య, రమేష్, గజ్జల శ్రీనివాస్, అంజయ్య, కర్ర కాంతం పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఫుడ్ పాయిజన్

### రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్



**సుల్తానాబాద్ నవంబర్ 30 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే 51 మంది విద్యార్థుల జీవితాలు గాల్లో కల్సాయని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు శనివారం సుల్తానాబాద్ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుతుందో ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుంది కనీస వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారు మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ ఐ ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ గురయ్యారు వారు మృత్యుని జయించి బతికారు ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుంది మద్యానికి మంత్రి ఉండగానే విద్యకు మంత్రి లేదు ఈ ప్రభుత్వం విద్యార్థుల కోసం అసలు పట్టించుకోవడం లేదు మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారు ఎక్కడైనా ఏమైనా సంఘటన అధికారులు అస్సలు స్పందించడం లేదు అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయ లేకుండా ఎక్కడ పడ్డా గొంగడి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి గారు ఇప్పుడైనా స్పందించి హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నగర కార్యదర్శి మెడుగు సిద్ధార్థ, నాయకులు వినయ్, ఆశిష్, గణేష్, నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

